## హైదరాబాద్ ఫుడ్ ఇండియా ఎక్స్‌పో-25కు స్పాన్సర్‌గా కేఆర్‌బీఎల్

హైదరాబాద్, మే 02 (ప్రజా దర్బార్) : ఆహార పరిశ్రమలో గ్లోబల్ లీడర్, ప్రపంచంలోని నెం.1 ఇండియా గేట్ బాస్మతి రైస్ మాతృసంస్థ అయిన కేఆర్‌బీఎల్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని ప్రీమియర్ ఫుడ్ ఇండియా ఎక్స్‌పో–2025కు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందని కేఆర్‌బీఎల్ మోడర్న్ ట్రేడ్, ఈ–కామర్స్ విభాగం మార్కెటింగ్, బిజినెస్ హెడ్ కునాల్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కఆర్‌బీఎల్ వారి ప్రధానమైన ఉత్పత్తులు ఇండియా గేట్ బాస్మతి రైస్, యూనిటీ బాస్మతి రైస్, జబ్రీన్ బాస్మతి రైస్‌లత పాటు ఇటీవలే విడుదల చేసిన బిర్యానీ మసాలానుకూడా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

శనివారం,మే 032025 పేజీలు : 8


## ఇష్టంతో చదివితే.. కష్టంగా ఉండదు

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

### - లక్ష్యాలను సాధించి ఉన్నతంగా స్థిరపడాలి -

### విద్యా బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ - మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మే 02 (ప్రజాదర్బార్): రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థు ల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు.ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసిం చాలని మంత్రి అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసిం చాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొం దించుకునే ముందుపోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయా లని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చరర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలి చిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు.ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికా రులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ స్కాం కేసులో

## ఏ 1 నిందితుడు మొయినుద్దీన్ అరెస్ట్

**హైదరాబాద్,మే02:**తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ1 నిందితుడు మొ యినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు శంషాబాద్ విమా నాశ్రయంలో అరెస్టుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఈ గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తేలడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విచారణను ఏసీబీ అధికారులకు అప్పగించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేయగా.. ఇవాళ నిందితుడు అయిన మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు జారీ చేశారు. కాగా ఈ కేసు నమోదైన వెంటనే మొయినుద్దీన్ తన కుమారునితో కలిసి దుబాయ్ పారిపోయాడు. ఈ రోజు దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు రాగానే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. అతన్ని వెంటనే విమానాశ్రయం నుంచి నేరుగా బంజా రాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో మొయినుద్దీన్‌దే కీలక పాత్ర అని అధికారుల విచారణలో వెల్లడైన విషయం తెలిసిందే. మోయినుద్దీన్ ఈ కుంభకోణంలో గొర్రెల కొనుగోలు కంట్రాక్టరుగా వ్యవహరించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే గురువారం అతనికి సంబంధించిన నివాసాల్లో సోదాలు నిర్వహించి కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తుంది. అలాగే ఇదే కేసులో ఇప్పటికే అరెస్టు చేసిన వారి నుంచి కీలక సమాచారం సేకరించారు. ఈ స్కాంలో రాంచందర్, కళ్యాణ్ ల పాత్ర స్పష్టమైంది. వీరిద్దరు కలిసి బ్రోకర్లు, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో.. వివిధ ప్రాంతాల్లో గొర్రెలను కొనాలని రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులకు, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంతో వారిని అరెస్ట్ చేసి..

# మే 20 న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో మహా ధర్నా..

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా పిలుపు



రామ రాజేష్ ఖన్నా
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

హన్మకొండ ప్రజాదర్బార్ మే 2: జాతీయ ఆరోగ్య మి షన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 20 మే 2025 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హైదరాబాద్ ఇందిరా పార్క్ లో మహా ధర్నా కార్యక్ర మాన్ని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది.

# తోటి ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్- వివరాలు వెల్లడించిన రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్


వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 2(ప్రజాదర్బార్)తోటి ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు సీనియర్ అసిస్టెంట్ శుక్రవారం పట్టుబడ్డాడు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే శ్రీధర్ ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం సంబంధిత అధికారీ నుండి రూ. 8వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం రూ. 8వేలను శ్రీధర్ డిమాండ్ చేయగా, సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శుక్రవారం సాయంత్రం 4:00 ప్రాంతంలో ఏసీబీ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో శ్రీధర్ ను నగదుతో



పాటు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. శ్రీధర్ పై కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులు వెంటనే నాంపల్లి న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు. ఎవ్వరైనా అధికారులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

## జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో

# వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి




మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,మే02(ప్రజా దర్బార్): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. 5 నుంచి 20వ తేదీవరకు, గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్ లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్ లా, ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ వున్నారు. వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, సైబరాబాదు డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టరు రాధికాగుప్తా, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉ పేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మే 5 నుండి 20 వరకు ఒక్క మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేయాలి.

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 2. మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం డా ఆఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామకృష్ణా రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే నెలాఖరు వరకు భూ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 5 నుంచి మే 20వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12,759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# ప్లాట్ ఇప్పిస్తాం అని నమ్మబలికి పైసలుకి టోకరా

# చంపుతామని బెదిరించి కారు అద్దాలు ధ్వంసం

**- రూపాయలు 5,60,000/- నగదును కాజేసిన దుండగులు- కేసు వివరాలను వెల్లడించిన సిఐ విజయ్ కుమార్- క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు- అరెస్టు చేసిన శంషాబాద్ సిసిఎస్ మరియు షాద్ నగర్ పోలీసు**

షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):- ప్లాట్ ఇప్పిస్తాం అని స్నేహితులకు నమ్మబలికి హైదరాబాద్ నుంచి పిలిపించి పైసలకు కన్నం వేసిన దుర్ఘటన షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగినట్లు సీఐ విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పరచిన సందర్భంగా పోలీసు వారు ఫిర్యాదుదారు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు వెల్లడిస్తూ..రొయ్యల మల్లేశ్ తేదీ: 27.04.2025 సమయం 11 గంటలకు తన దగ్గర పైసలు దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాది స్నేహితుడు అయిన చింతోజు శ్రీధర్ కాల్ చేసి షాద్ నగర్ లో ని విట్యాల గ్రామ శివారు లో సువర్ణ కుటీర్ వెంచర్ లో ఒక ప్లాట్ అమ్మకానికి ఉంది అని చెప్పగా ఫిర్యాది దానికి సరే అని చెప్పి అదే రోజు ఫిర్యాది మరియు అతని స్నేహితులను తీసుకొని బ్రీజా కారు లో %=ం%.5,60,000/-ప్లాట్ అడ్వాన్స్ కోసం పెట్టుకొని హైద్రాబాద్ నుండి షాద్ నగర్ కారు లో రాగా శ్రీధర్ అనే వ్యక్తికి కాల్ చేయగా శ్రీధర్ అనే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు బైక్ మీద మా దగ్గరికి వచ్చి మాతో పాటు రండి అని చెప్పగా మేము బ్రీజా కారులో వాళ్ళను వెంబడించారు.విట్యాల విలేజ్ శివారు సువరణ కుటీర్ వెంచర్ లోకి వెళ్ళగానే బైక్ మీద వచ్చిన్న ముగ్గురు వ్యక్తులు కారును పెద్ద రాళ్ళు అడ్డము పెట్టి కారు యొక్క అద్దాలు రాళ్ళతో పగులగొట్టి కారులో ఉన్న ప్లాట్ కోసం తీసుకొచ్చిన డబ్బులు 5,60,000/- లను గుంజుకొని ఫిర్యాది మరియు అతడి స్నేహితులను రాళ్ళతో మరియు చేతులతో కొట్టి ఎవరికైనా చెప్తే చంపుతాము అని బెదిరించి అక్కడి నుండి పారిపోయారన్నీ అని షాద్ నగర్ పిఎస్ లో తేదీ: 29.04.2025 రోజు ఫిర్యాదు చేయగా ఇ విషయం లో కేసు నమోదు చేయడం జరిగిందన్నీ షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు.కేసు దర్యాప్తు లో బాగంగా తేదీ 01.05.2025 నాడు ఇట్టి కేసును సిసిఎస్ శంషాబాద్ షాద్ నగర్ పోలీసు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా కేసును ఛేదించి నిందితులు అయిన చింతోజు శ్రీధర్ మరియు శ్రీధర్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు వాళ్ళు ముందుగా అనుకున్న దాని ప్రకారం చింతోజు శ్రీధర్ యొక్క స్నేహితుడు అయినా మల్లేష్ ను ఏదో రకంగా మోసం చేసి అతడి వద్ద నుండి డబ్బులు గుంజుకొని వెళ్లిపోవాలిలిమొదటి నిందితుడులి చింతోజు శ్రీధర్ తండ్రి ముకుందం చారి, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: చారి, వృత్తి: మెకానిక్, నివాసం,సాయిప్రియ కాలనీ, షాద్‌నగర్ టౌన్. మరియు లిరెండవ నిందితుడులి నాగేశ్వరము శ్రీధర్ తండ్రి లేట్ గంగాధరము, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: ఎస్టి (ఎరుకలి), వృత్తి: మూవీ డైరెక్టర్, నివాసం: 8-3, 299/హెచ్/43, హైలమ్ కాలనీ, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ కు చెందినవారు




పన్నాగం వేసినట్లు తెలిపారు.నిందితులు అయినా శ్రీధర్ మరియు అతని స్నేహితుడు ఫిర్యాది దగ్గరి నుండి అతనిని చంపుతామని బెదిరించి ఫిర్యాది దగ్గర ఉన్న డబ్బులు 5,60,000/-గుంజుకొని పారిపోయినాము అని ఒప్పుకున్నట్లు చెప్పారు. నిందితుల వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసుకు సంబంధించిన %=ం%.2,70,000/- రూపాయలు,రెండు మొబైల్ ఫోన్లు, హొండా షైన్ ద్విచక్ర వాహనం ఏపీ 53 ఈ ఎక్స్ 9041 వాహనం నిందితుల వద్ద నుండి స్వాధీన పర్చుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనదన్నీ తెలిపారు. కేసు చేదనలో శంషాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఎల్ సి నాయక్ ఐపీఎస్ , ఏసిపి శేషంక్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పవన్ , సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ బాబు గారు మరియు వారి సిసిఎస్ స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీబీ సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో, కె విజయ్ కుమార్, ఇన్ స్పెక్టర్, ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డి ఐ, క్రైమ్ డిఎస్ఐ శివ రెడ్డి మరియు క్రైమ్ టీం పోలీసులు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్ర పోషించారు, మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

## మనువాదుల చెర నుండి

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

మోమిన్ పేట్ మే2 ప్రజాదర్బార్.:భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చేసి మనువాద రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాలని చూస్తుందని తెలిపారు ఈ సందర్భంగా పార్లమెంటులో భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసినప్పటి నుంచి దాన్ని కాపాడుకోవాలని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు రాహుల్ గాంధీ దిశా నిర్దేశం చేశారు. అందుకోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన పోరాటం చేస్తున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగం గురించి అంబేద్కర్ చేసిన త్యాగాల గురించి గ్రామ గ్రామాన వివరిస్తు న్నారు. కాబట్టి ఈ బిజెపి పార్టీ నాయకులు గతంలో నడిచినటువంటి మనువాద రాజ్యాంగం మళ్లీ వస్తే ఈ దేశంలో పేద ప్రజలు దళితులు పూర్తిగా అణచబడతారని తెలిపారు అందుకోసం మనవాదుల రాజ్యాంగం తయారు కాకముందే ప్రజలందరూ మేల్కొని డాక్టర్ బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు సురేందర్ మహంత్ స్వామి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ కేసారం గ్రామ నాయకులు చంద్రయ్య ఆనం దం నాయక్ అలీ మైపాల్ నందు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ.

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 2. సాధారణ బదిలీల్లో భాగంగా 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఒక పోలీసు స్టేషన్‌లో ఐదు సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. పోలీసు స్టేషన్‌లలో ఖాళీలను సిబ్బందికి తెలుపుతూ, సీనియారిటీ ప్రకారం పోలీసు స్టేషన్‌లను కేటాయించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది ట్రాన్స్ఫర్ కాగా 52 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు) లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హాన, %ాదీ% ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, %ఞూ% సూపరింటెండెంట్ వంశీ, %ా×% శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టం



భూపాలపల్లి ప్రజాదర్బార్ మే 2.ఘనపురం మండల కేంద్రంలో మొన్న నిన్న పడిన అకాల వర్షాలకు ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం తిరుపతి అనే రైతు 10ఎకరాల పొలం కౌలుకు దున్నుచున్నాను వరి పంట చేతికి వచ్చినది అనే వరకు అకాల వర్షం కారణంగా పంట మొత్తం కింద పడడంతో పొలమంతా (వరి)నిటా మునిగనది.ఇలాగే మళ్ళీ వర్షం పడితే వడ్లు మొలకెత్తుతాయిలిఘనపూర్ వ్యవసాయాధికారి ఐలయ్య గారికి నిట మునిగిన వరి పొలం చూపించి ప్రభుత్వం చే ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు లికావున తమను మన ఎంఎల్ఏ గారు,కలెక్టర్ గారు, అయినా ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు తిరుపతి వేడుకుంటున్నారు

# యధేచ్ఛగా ఇసుకను తవ్వకాలు?

ములుగు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరు పేద కుటుంబాలకు ఇండ్ల కోసం వాగులోనుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు మిర్చి కల్లాలకు గాని, నూతన ఇండ్లకు తోలుకోవచ్చని ఆదేశించింది. కొంతమంది దీనిని ఆసరాగా చేసుకుని యూనియన్ పేరుతో ఇష్టారాజ్యంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా హనుమంతు వాగును తవ్వేస్తున్నారు.జిల్లాలోని కన్నాయిగూడెం మండలం బుట్టయిగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్ల యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ ఉంటే ఇసుక పుష్కలంగా తవ్వుకోవచ్చని, అంతేకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఎవరైనా ప్రశ్నిస్తే మాకు యూనియన్ ఉందని అధ్యక్షుడు పేరు చెప్పి, విచ్చలవిడిగా రవాణా చేసుకోవచ్చనే దిశగా అక్రమార్కులు ఆలోచిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సపోర్ట్ దండిగా ఉండడంతో రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు ఒక్క ఇసుక లోడ్ ట్రాక్టర్ కు 1200 రూపాయలు తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవిన్యూ అధికారుల కళ్ళముందే ఇంత జరుగుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ఉద్యోగుల డిఏ రూ.10 కోట్లు పెండింగ్‌లో ఉంది..

## - ప్రభుత్వం స్పందించి సకాలంలో అందించాలి..- పట్టించుకోక పోతే జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తాం..- రాష్ట్ర టీజీవో అధ్యక్షుడు శ్రీనివాసరావు..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఉద్యోగుల డిఏ రూ.10 కోట్లు పెండింగ్‌లో ఉందని, ప్రభుత్వం స్పందించి సకాలంలో అందించాలని కేంద్ర కమిటీ, రాష్ట్ర టీజీవో అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగులకు డిఏ ఐదు వేల కోట్లు పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ సమస్యలు తొలగిపోతాయని భావించామని, అందుకే ఉద్యోగ సంఘాలు సపోర్టుగా నిలిచాయని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేవని తెలియజేశారని, కానీ రోజురోజుకు పెండింగ్ డిఏలు ఎక్కువవుతున్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి తొందరలోనే అంచెలంచెలుగా వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ముందుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి, ముఖ్య కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో నిరసనలు, ప్రదర్శనలు తదుపరి కార్యక్రమాలు అంచెలంచెలుగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజీవో అధ్యక్షురాలుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ని నియమించడం జరిగిందని రాష్ట్ర టీజీవో అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక టీజీవో జిల్లా అధ్యక్షురాలుగా పనిచేసిన జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ పొందడంతో ఆమె స్థానంలో విజయలక్ష్మిని టీజీవో అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ టీఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, టీజీవో స్టేట్ ట్రెజరర్ ఎం ఉపేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, టిఎన్జీవోస్ భూపాలపల్లి ప్రెసిడెంట్ బూరుగు రవి, టీజీవో హనుమకొండ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, టీజీవో కల్చరల్ సెక్రటరీ కోల రాజేష్ కుమార్, టీజీవోస్ రంగారెడ్డి ప్రెసిడెంట్ కె రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో రవి, సామ్యూల్, జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్, ఆర్టీవో సంధాని, హార్టికల్చర్ ఆఫీసర్ సునీల్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగమే ఊపిరిగా పనిచేసిన అధికారిని శైలజ.

# - ప్రజలకు సేవ చేసిన అధికారిని ఏనాడు మరువరు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మే 2.. ఉద్యోగమే తన ఊపిరిగా పనిచేసే అందరి నుండి మంచి మన్ననలు పొందిన అధికారిని బిసి సంక్షేమ శాఖ అధికారి శైలజా అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బీసీ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న టి.శైలజ ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బి.సి సంక్షేమ శాఖ. అధికారి శైలజ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు నుండి అధికారిని శైలజ బి సి సంక్షేమ శాఖ తో పాటు పలు శాఖల లో అదనపు బాధ్యతలను సైతం విజయ వంతంగా నిర్వర్తించారని తెలిపారు. నిబద్ధతకు మారూ పేరుగా ప్రభుత్వం పథకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు.

జిల్లా లో అందరి మన్నలను పొందుతూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించిన అధికారిని శైలజ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.రాష్ట్ర గెజిటెడ్ సంఘం, కేంద్ర కమిటీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులుగా శైలజ సేవలు అందించారని అన్నారు. ఉద్యోగిగా తన ప్రయాణంలో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.



# గద్దరన్న ఐకాన్ అవార్డ్స్ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే




అల్వాల్, మే 2 (ప్రజాదర్బార్): హైదరాబాద్ బియ్యం బిర్లా సైన్స్ సెంటర్ ఆడిటోరియం లో ఈనెల 3వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు సాయి అలేఖ్య సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అరుణ ఉపద్రాష్ట నిర్వహణలో "జాన పదం మా ప్రాణ పదం" తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కవులు, కళాకారులకు "గద్దరన్న ఐకాన్ అవార్డు - 2025"ఉగాది నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఒక వినూత్న మైన కార్యక్రమం నిర్వహిస్తున్నారని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సీఎల్ యాదగిరి వెల్లడించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్న కవులు, కళాకారులను 39 మందిని ఎంపిక చేసి అవార్డుల ను అంద జేస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్య అతిధులు తెలంగాణ రాష్ట్ర స్పీకర్. కావున ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని నిర్వాహకురాలు సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘం చైర్మన్ అరుణ ఉపద్రాష్ట పేర్కొన్నారు.

# భీమలింగం కత్వ గేట్లను మూసివేసిన అధికారులు







యాదాద్రి(మే 01(వలిగొండ) ప్రజాదర్బార్ న్యూస్: మండల కేంద్రం నుండి కాటపెల్లి వరకు రోడ్డు వెడల్పు నిర్మాణం జరుగుతున్న క్రమంలో భీమలింగం కాల్వపై ఆర్ అండ్ బి అధికారులు వంతెనలను నిర్మించుటకు అంతరాయం కలుగుతున్నందున సంగెం వద్ద భీమలింగం కత్వ గేట్లు మూసివేసి నీటిని నిలుపుదల చేస్తున్నామని ఇరిగేషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వలిగొండ నుండి సుంకిశాల వరకు భీమలింగం కాల్వపై 7 వంతెనల నిర్మాణం చేయుట కొరకు నీటిని నిలుపుదల చేస్తున్నామని నిర్మాణం పూర్తయిన వెంటనే నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. దీనికి రైతులు ఇరిగేషన్ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# సహకార శాఖ బ్యాంక్ దినదిన ప్రవర్తమానమై వెలుగొందాలి : మంత్రి తుమ్మల




యాదాద్రి(భువనగిరి) మే 02 (ప్రజాదర్బార్) సహకార శాఖ బ్యాంక్ దినదిన ప్రవర్తనమానమై వెలుగొందాలని రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ కోపరేటివ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి లో తడక రమేష్ ఆధ్వర్యంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావులతో కలిసి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కేవలం వెయ్యి మందితో ఖాతాలను 6.50 లక్షలతో ప్రారంభించిన సహకార బ్యాంకు నేడు 400 కోట్ల తో లక్ష మంది ఖాతాలతో వెలసిల్లటం ఐక్యతకు, అంకిత భావానికి నిదర్శనమన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారని, కొంగర భాస్కరరావు ఆశయాన్ని నిలబెట్టారని అన్నారు. భూదాన్ ఉద్యమానికి పేరుందిన పోచంపల్లి ప్రాంతంలో ధాన్యం కూడా ఎక్కువగా పండుతుందన్నారని, చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు 290 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల చేయడం జరిగిందని 75 వేల నుండి 1.50 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు తీసుకుంటామన్నామనీ, విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖల ద్వారా యూనిఫామ్స్ మెటీరియల్లు కొనుగోలు చేయిస్తామన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీగా ఏర్పడడం యునెస్కో వారిచే హెరిటేజ్ గ్రామంగా గుర్తింపు తెచ్చుకోవడం ఈ ప్రాంతం నేతన్న నెలవుగా మారిందన్నారు. ఉత్పత్తులు మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేపిస్తామన్నామని అన్నారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణాలు అందించేటప్పుడు బంధువులుగా చూస్తూ సొంత సంస్థగా నడిపించినప్పుడే సహకార  శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేనేత సంఘాలన్నీ కలిసి ఐక్యతతో నిలబడడం అభివృద్ధికి చిహ్నం అని, కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ మాట్లాడుతూ  పొదుపు పథకాలన్నీ అమల్లోకి తెస్తామని, ఆర్డీలు కట్టిస్తా మన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18 వేలు, అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ చేసే పద్ధతి వచ్చే నెల నుండి అమల్లోకి వస్తుందన్నారు. చేనేత వస్త్రాలైన బెడ్షీట్లు, టవల్స్, లుంగీలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకరంగా షోరూమ్లను ఏర్పాటుచేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా టెక్స్టైల్స్ డిప్లమా కోర్సులో 60 మంది అభ్యసిస్తున్నారని తెలియజేశారు. గతంలో 57 సంవత్సరాల వారికే బీమావర్తించేదని, ప్రస్తుత ప్రభుత్వం వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధులైన వారికి ఐదు లక్షల బీమా ను వర్తింపచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి మదన్ గోపాల్ స్వామి, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

రాజన్న సిరిసిల్ల, మే –2, ప్రజాదర్బార్ ప్రతినిధి: ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇళ్లు నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేయాలని సూచించారు. మంచినీళ్లు అధికంగా తీసుకోవాలని తీసుకోవాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తువులను ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో దూర వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. ఎండలు వల్ల చర్మం పై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని



సంబంధిత అధికారులకు సూచించారు.

## నవీన ఆదర్శ ప్లే & హైస్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ప్రజా దర్బార్ కొడంగల్ మే 2:– తల్లిదండ్రులకు శాలువా మొమెంటుతో సన్మానించారు.. స్కూల్ యాజమాన్యం.. ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు మహీన్ 557/600, సాయి శ్రీ 547/600, వైష్ణవి 530/600, బిందు 528/600, బిలాల్ 506/600, అక్షిత 503/600, శరత్ 492/600, శివశంకర్ 490/600, శ్రీహరి 483/600, శివప్రసాద్ 451/600, జస్వంత్ 429/600,. తదితర విద్యార్థులకు. పాఠశాల ఫౌండర్ డి .వెంకటయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ 38 సంవత్సరాల.. సుధీర్గా అనుభవంలో ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతూ . ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తూ. 100% ఫలితాలు. అందిస్తూ. నాణ్యమైన విద్యను అందిస్తూ.



వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ఏకైక పాఠశాల నవీన ఆదర్శ స్కూల్ అని తెలిపారు, అలాగే , భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఐఏఎస్ ,ఐపీఎస్, సైంటిస్టులు వంటి ఉద్యోగాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు .పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు మరియు100% ఫలితాలు. విజయ డంక మోగించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయభిలాషులకు. ఉపాధ్యాయ బృందానికి. అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారీగా కల్తీ నిత్యవసర వస్తువుల పట్టివేత


శంషాబాద్ : నకిలీ కిరాణా వస్తువుల తయారీ కేంద్రంపై ఎన్ఓటీ పోలీసుల దాడులు నిర్వహించారు. పక్క సమాచారంతో మంగళవారం రాత్రి రాజేంద్రనగర్ జోన్ ఎస్వోటీ పోలీసుల బృందం ఒక్కసారిగా దాడులు నిర్వహించి, నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 8 లక్షల విలువ చేసే నకిలీ కిరాణా వస్తువులు స్వాధీనం చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ఎస్ఓటి సిఐ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో నకిలీ కిరాణా వస్తువులు తయారు చేస్తున్నారని పక్క సమాచారం వచ్చింది. దీంతో ఎస్వోటీ పోలీసులతోపాటు మైలార్దేవుపల్లి పోలీసుల బృందం ఒక్కసారిగా నకిలీ తయారీ కేంద్రంపై దాడుల నిర్వహించామని తెలిపారు. ఈ దాడులలో ఫునోబా, ఖుషి,రీత,మనీషా నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ,మరో వ్యక్తి వీరేంద్ర గహ్లాట్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరి వద్ద నుంచి నకిలీ బ్రూక్ బ్యాండ్ రెడ్ లేబుల్ టీ పౌడర్, తాజ్ మహల్ టీ పౌడర్, వీల్ సర్ఫ్, ప్యారేట్ కొబ్బరినూనె, కంఫర్ట్ కండిషనర్, క్లీనిక్ ప్లస్ హెయిర్ షాంపూ, కార్న పౌడర్, బాడీ లోషన్ లాంటి 20 రకాల కిరణా వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మొత్తం వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాటి విలువ 8 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. నిందితులను మైలార్దేవుపల్లి పోలీసులకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ర్యాంకర్ జీషాన్ నీ సన్మానించిన పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు

యాదాద్రి(బీబీనగర్) మే 02 (ప్రజాదర్బార్) బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ఎండీ పర్వేశ్ కుమారుడు ఎండీ జీషాన్ ఔషాపుర్ లోని ఆల్ఫోర్స్ కాలేజీ లో ఇంటర్ చదువుకొని, ఇంటర్ ఫలితాల్లో 993 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడంతో పాటు, ఐఐటి – జేఈఈ మెయిన్స్ లో 99.8 శాతంతో అల్ ఇండియాలో 1900 ర్యాంకు సాధించినందుకు గాను పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ మోయిన్ జీశాన్ నీ శాలువతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ముస్లిం కంమ్యూనిటీ కి చెందిన విద్యార్థులు జీషాన్ నీ ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ర్యాంకులు సాధించేలా ప్రయత్నం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి ఎండీ దస్తగిరి, ఖాజా మొయినుద్దీన్, సయ్యద్ బషీర్, మిస్బా, అజీమ్ నజీర్, నదీమ్, నయీం, అక్బర్, అస్లాం, మరియు బీబీనగర్ జామ మజిద్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ దేవరకొండ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : రాజు నాయక్




యాదాద్రి(భువనగిరి) మే 2 (ప్రజాదర్బార్) సినిమా హీరో విజయ్ దేవరకొండ గిరిజనులను టెర్రరిస్టుతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధరవత్ రాజు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ లో భాగంగా విజయ్ దేవరకొండ పహాల్గావ్ (జమ్మూ కాశ్మీర్) లో టెర్రరిస్టులు కాల్పులు జరపడంపై స్పందిస్తూ 500 సంవత్సరాల క్రితం ఆదివాసులు, గిరిజనులు ఈ విధంగానే కొట్టుకునేవారని, ఈ విధంగానే దాడులు చేసే వారని వ్యాఖ్యానించారు. వారికి చదువు రాదని, చదువు లేదని హీనమైన మాటలతో వారి పైన నిందలు వేసి వారిని అవమానపరిచారని, ఈ దేశానికి మూలపురుషులు ఆదివాసులు(గిరిజనులు) అలాంటి వారి పైన సినిమా హీరో విజయ్ దేవరకొండ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని, అతనిపై సుమోటోగా పోలీసులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## వడదెబ్బ నివారణపై విస్తృత స్థాయిలో
# అవగాహన కార్యక్రమాలు: కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే02(ప్రజాదర్బార్)జిల్లా లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. మండు టెండల్లో వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడనివి వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం, చేనేత



వస్త్రాలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడ నిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులోచూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి: కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల మే 02 శుక్రవారం (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల జూనియర్ కలశాల మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్అసంతృప్తి వ్యక్త పరిచారు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన గురుతరమైన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు..శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులతో



ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడంబాధాకరమన్నారు...ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాల న్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను మందలించారు..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు. .విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాల న్నారు..విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు.. అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు..విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు...సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు..సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ ,కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు...

## కులగణనను బుట్ట దాఖలు చేస్తే తీవ్ర పరిణామాలు
### - హెచ్చరించిన ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హైదరాబాద్, మే 02 (ప్రజా దర్బార్) : వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జనాభా గణనలో కుల గణనకు మోడీ ప్రభుత్వం పచ్చజెండా ఊపడం హర్షణీయం అని, పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు మాదిరి ఇదికూడా కులగణన చేసి బుట్ట దాఖలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ప్రతిపక్షాల నిరంతర ఒత్తిడి కారణంగా జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కుల గణనతో వెనుకబడిన వర్గాలను గుర్తించడం, సామాజిక అసమానతలను పరిష్కరించడానికి, అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి లక్ష్య విధానాలను అమలు చేయడానికి ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందు, కుల గణనను



ప్రతిపక్ష పార్టీల 'పట్టణ నక్సల్' ఆలోచనకు సంకేతంగా పేర్కొన్నా ప్రధాని మోదీ కుల ఆధారిత జనాభా గణనకు ఆమోదం తెలపడం దేశ ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు.

# విజయవాడ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

## అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా గుణదల రైల్వే స్టేషన్లో జరుగుతున్న గుణరాభివృద్ధి పనులను పరిశీలించిన జిఎం





(ప్రజాదర్బార్/విజయవాడ) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం(02.05.2025) విజయవాడ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం లో భాగంగా గుణదల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న జరుగుతున్న పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయనతో పాటు విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పార్టీ, డివిజన్ లోని ఇతర సీనియర్ అధికారులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ విజయవాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ నెంబర్ 6 నుండి తనిఖీని ప్రారంభించారు. అక్కడ ఆయన ప్రయాణికుల సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాలు, భద్రతా అంశాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, మంచినీటి కుళాయిల పనితీరును పరిశీలించారు. గ్రూప్ లాబీని తనిఖీ చేసి, లోకో పైలట్లతో మాట్లాడారు. అలాగే సిబ్బందితో మాట్లాడి, రోజువారి పనిలో సాధారణంగా ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదేని చిన్న సమస్య ఎదురైనా కూడా వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విజయవాడ రైల్వే స్టేషన్ లోని ప్లాట్ ఫాం నెంబర్ 1 లోని ప్రయాణికుల సౌకర్యాలను కూడా జనరల్ మేనేజర్ పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా విజయవాడ రైల్వే స్టేషన్ లో రైలు నెంబర్ 22851 సంత్రాగచి.. మంగళూరు ఎక్స్ప్రెస్ ను జనరల్ మేనేజర్ తనిఖీ చేశారు. ఈ రైలులో అందిస్తున్న ఆన్ బోర్డ్ హౌస్ కీపింగ్ సర్వీస్ (ఓ.బి.హెచ్.ఎస్), శుభ్రత అలాగే రేక నిర్వహణ మొదలైన వాటిని తనిఖీ చేసి ప్రయాణికుల సంతృప్తిని మరింతగా మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా, పరిశుభ్రతపై ఏదేని ఫిర్యాదులు అందినతో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ప్రయాణికులకు త్రాగునీరు, మజ్జిగ సేవలను పంపిణీ చేయడానికి ప్లాట్ ఫామ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటుచేసిన సమ్మర్ కియోస్క్ ను జనరల్ మేనేజర్ సందర్శించి, విజయవాడ డివిజన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు చేపట్టిన ఈ స్వచ్ఛంద సేవలను ప్రశంసించారు. తర్వాత జనరల్ మేనేజర్ గుణదల రైల్వే స్టేషన్ కు సెల్ఫ్ ప్రొపైల్ ఇన్ స్పెక్షన్ కార్ (ఎస్.పి.ఐ.సి) ద్వారా చేరుకునే ముందు రియర్ విండో తనిఖీలు రైలు పట్టాల భద్రతా అంశాలను పరిశీలన చేశారు. ఆ తర్వాత అమృత్ భారత్ స్టేషన్ (ఏ.బి.ఎస్.ఎస్) పథకంలో భాగంగా 24.37 కోట్ల రూపాయల వ్యయంతో గుణదల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్లాట్ ఫారం ఉపరితల మెరుగుదలలు, అదనపు కవర్ ఓవర్ ప్లాట్ ఫామ్, 2 లిఫ్ట్ ల ఏర్పాటు, వెయిటింగ్ హాల్, ముఖ భాగం భవనం అండ్ సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని మెరుగుదలలు మొదలైన పనులు పురోగతిలో ఉన్నాయి. వీటిలో ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన అనేక సౌకర్యాల గురించి అధికారులు ఆయనకు వివరించారు. పునరాభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జనరల్ మేనేజర్ అధికారులను ఆదేశించారు.

# భారతీయ రైల్వేల ద్వారా ఆధ్యాత్మిక చారు ధామ్ యాత్ర

## 17 రోజుల యాత్ర, చారు ధామ్ తో పాటు ఇతర యాత్రస్థలాలు

### - 27 మే,2025 నాడు ఢిల్లీ లోని సర్దార్ జంగ్ నుంచి ప్రారంభం - బద్రీనాథ్,పూరి జగన్నాథ్, రామేశ్వరం, ద్వారకాదీష్ అండ్ జ్యోతిర్లింగాలు- డీలక్స్ ఏసీ రైలు 3.. స్టార్ హెూటల్ లో బస అనుభవం, స్వచ్ఛమైన శాఖాహార భోజనం పటిష్టమైన భద్రత

(ప్రజాదర్బార్/కొత్త ఢిల్లీ)భారతీయ రైల్వేలు మరో ఆధ్యాత్మిక యాత్ర రైలును ప్రవేశపెట్టింది. చారుదాం, బద్రీనాథ్, పూరి జగన్నాథ్, రామేశ్వరం, ద్వారకా దీష్, ముఖ్యమైన జ్యోతిర్లింగాలు దర్శించడం జరుగుతుంది. 17 రోజుల యాత్ర రైలు ఈనెల 27న(27 మే,2025న)ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ రైల్వే స్టేషన్ నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. ఈ డీలక్స్ ఏ సీ రైలు లో 3 స్టార్ హెూటల్ లో బసచేసిన అనుభవం ఉంటుంది. ప్రయాణికులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయబడ్డాయి.వేలాది మంది భక్తుల అభీష్టాన్ని నెరవేర్చే ఉద్దేశంతో భారతీయ రైల్వేలు "భారత్ గౌరవ్ డీలక్స్ ఏసి టూరిస్ట్ రైలు అత్యంత పవిత్రమైన చారు ధామ్ యాత్ర రైలును నడపడానికి చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ రైల్వే స్టేషన్ నుంచి చారు ధామ్ యాత్ర కు బయలు దేర నున్న ఈ రైలు చారు ధామ్ తో పాటు, బద్రీనాథ్, పూరి జగన్నాథ్, రామేశ్వరం, ద్వారకాదీష్, ముఖ్యమైన జ్యోతిర్లింగాల దర్శనం కావిస్తుంది. ఈ యాత్ర రైలు 17 రోజుల పాటు కొనసాగనుంది. ఇండియన్ రైల్వేస్ టూరిజం అండ్ క్యాటరింగ్ కోఆపరేషన్ (ఐ ఆర్ సి టి సి) ఆధ్వర్యంలో ఈ యాత్ర రైలు కొనసాగుతుంది. చార్ధామ్ తో పాటు మరిన్ని పవిత్రమైన యాత్ర స్థలాలను దర్శించాలనుకునే యాత్రికులకు ఇది ఒక సువర్ణ అవకాశం. బద్రీనాథ్ ఆలయంతో పాటు మాన గ్రామం అండ్ జోషి మట్, రిషికేష్, పూరి జగన్నాథ్, కోణార్క సూర్య దేవాలయం, చంద్రబాగా బీచ్, రామేశ్వరం అండ్ ధనుష్కోడి, ద్వారకలో ద్వారకా దీష్ ఆలయం, నాగేశ్వర్ జ్యోతిర్లింగ, ద్వారక తోపాటు కాశి విశ్వేశ్వరుని దర్శనం అలాగే నాసిక్, పూణే నగర దర్శనం కూడా ఉంటుంది.భారత్ గౌరవ్ డీలక్స్ ఏసి యాత్ర రైలు అధునాతనమైన, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో తీర్చిదిద్దబడింది. ఈ రైలులో భోజనం,టిఫిన్ చేయడానికి చక్కటి డైనింగ్ రెస్టారెంట్ ఉంటుంది. ఇందులో ఏసీ 1, ఏసి 2, ఏసి 3 క్లాసులు ఉంటాయి. ప్రనికుల అలాగే రైల్వే భద్రత కోసం ప్రతి కంపార్ట్మెంట్ లో సీసీటీవీ కెమెరాలు అమర్చబడి ఉంటాయి. అలాగే ప్రయాణికుల భద్రత కోసం అధునాతనమైన ఆయుధాలు కలిగిన సెక్యూరిటీ సిబ్బంది ఉంటారు. వారు ప్రయాణం మొత్తంగా యాత్రికులతో మైత్రి భావంతో ఉంటూ వారిని సంతోష పరచడానికి తోడ్పడతారు. ఈ రైలులో 3. స్టార్ హెూటల్ అకామిడేషన్ కలిగి ఉంటుంది. ఈ యాత్ర రైలులో కేవలం శాఖాహార భోజనం మాత్రం ఉంటుంది.

